ప్రజాశక్తి
ఆదివారం 15 అక్టోబర్ 2023 5 అనంతపురం

సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు

అడకత్తెరలో అధికారులు..!





◆ ఉరవకొండలో ఒత్తిడి మధ్య ఉద్యోగం
◆ ముగ్గురి నడుమ నలుగుతున్న అధికారులు
◆ అక్కడ విధులు త్రిశంకుస్వర్గం

రాష్ట్రంలోనే అత్యంత క్లిష్టమైన నియోజకవర్గంగా ఉరవకొండ ఉంటుందనడంలో సందేహం లేదేమో. ఇక్కడ విధులు నిర్వహించడం అధికారులకు త్రిశంకుస్వర్గంలా ఉంటుంది. ముగ్గురు ముఖ్యమైన నాయకులుండటం, అందరినీ సమన్వయం చేయడం అధికారులకు తలకుమించిన భారమవుతోంది. అందులో ఒకరు ప్రతిపక్ష నాయకులైతే, ఇద్దరు అధికారపక్ష నాయకులున్నారు. వీరిలో ఏ ఒక్కరి మధ్య పొసగడం లేదు. అందులోనూ ముగ్గురు బలమైన వారే కావడంతో ఎటు అడుగు వేయాలో తెలియక అధికారుల అడకత్తెరలో చిక్కుకున్న పరిస్థితులు కన్పిస్తున్నాయి.

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ఉరవకొండ నియోజకవర్గంలో ప్రతిపక్ష పార్టీకి సంబంధించిన ఎమ్మెల్యేలే అసెంబ్లీ ఎన్నికల్లో గెలుస్తూ వస్తున్నారు. అధికారంలో ఉన్న పార్టీ గెలిచిన దాఖలాలు కూడా లేవు. 2019 ఎన్నికల్లోనూ అదే జరిగింది. రాష్ట్రమంతటా వైసిపి గాలి వీచినా ఉరవకొండలో మాత్రం టిడిపి గెలుపొందింది. పయ్యావుల కేశవ్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. అనంతరం ఆయన పిఏసి ఛైర్మన్ గానూ బాధ్యతలు చేపట్టారు. ఎమ్మెల్సీగా ప్రాతినిధ్యం వహిస్తున్న శివరామిరెడ్డి సైతం ఇదే నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈయన ప్రివిలైజ్ కమిటీ ఛైర్మన్‌గానూ ఉన్నారు. ఇక మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి వైసిపి ఉరవకొండ నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా ఉన్నారు. ఇలా ముగ్గురు ముఖ్యమైన నాయకులు ఈ నియోజకవర్గం నుంచి ఉన్నారు. దీంతో ఏదైనా కార్యక్రమాలు జరిగినప్పుడు ముగ్గురు నాయకులను సమన్వయం చేయడం ఇక్కడి అధికారులకు అడకత్తెరలో చిక్కిన పోకచెక్కలాగా మారింది. అవునంటే ఒకరికి కోపం కాదంటే మరొకరికి కోపం అన్నట్టుగా వ్యవహారాలుంటున్నాయి. ఈ వ్యవహారాల నడుమే ఇప్పటికే చాలా మంది అధికారులు ఇబ్బందులు పడుతున్న దాఖలాలున్నాయి. ఓటర్ల జాబితా విషయంలోనూ ఇప్పటికే ఆరుగురు ఉద్యోగులు సస్పెన్షన్‌కు సైతం గురయ్యారు. అక్కడ రిటర్నింగ్ అధికారులుగా వ్యవహరించిన వారికి కూడా ఇదే పరిస్థితి నెలకొంది.

గృహ ప్రవేశాల్లోనూ అధికారులకు తప్పని తిప్పలు

రాష్ట్ర ప్రభుత్వం అన్ని చోట్లా సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఉమ్మడి జిల్లాలోని ఈ నెల 12వ తేదీన పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాలను నిర్వహించారు. ఉరవకొండ నియోజక వర్గంలోనూ ఇవి జరుగు తున్నాయి. ఈ కార్యక్రమాల్లో ప్రొటోకాల్ సమస్య తలెత్తి అధికారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎమ్మెల్యేగా పయ్యావుల కేశవ్ ఉన్నారు. ఎమ్మెల్సీగా శివరామిరెడ్డి ఉన్నారు. వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా విశ్వేశ్వరరెడ్డి ఉన్నారు. ఈ గృహ ప్రవేశాల ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పేర్లు వేయడంలోనూ ఇబ్బందులు పడుతున్నారు. గడిచిన రెండు రోజులుగా ప్రారంభోత్సవాలు జరుగుతున్నాయి. వీటి ప్రారంభోత్సవ వేదికల్లో పేర్లు వేయడంలోనూ తలలుపట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఏ మాత్రం తప్పు జరిగినా ఏకంగా వేటు కూడా పడే అవకాశాలు ఉండడంతో అధికారులు బిక్కుబిక్కు మంటున్నారు. ఏమి చేస్తే ఏ నాయకుని ఆగ్రహానికి గురవాల్సి వస్తోందన్న ఆందోళన వారిలో కన్పిస్తోంది. ఇలా ఉరవకొండ నియోజకవర్గంలో ముగ్గురు నేతల మధ్య అధికారులు ఎటు వెళ్లాలో తెలియక సతమతం అవుతున్నారు.

కష్టం కార్మికులది.. సంపద కార్పొరేట్లకు..!

◆ అంబానీ, అదానీల సేవలో కేంద్ర ప్రభుత్వం
◆ రాయలసీమలో ఖనిజ సంపద ఆధార పరిశ్రమలు పెట్టాలి
◆ కార్మిక హక్కుల పరిరక్షణకు ఐక్య పోరాటాలే మార్గం
◆ సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

కార్మికుల కష్టాన్ని కార్పొరేట్లకు అప్పగించేలా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పాలన సాగిస్తోందని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు విమర్శించారు. సిఐటియు రాయలసీమ ప్రాంతీయ సమావేశాలు అనంతపురంలోని గణేనాయక్ భవన్‌లో శనివారం ప్రారంభమయ్యాయి. రెండు రోజులపాటు నిర్వహించే సమావేశాలకు రాయలసీమ వ్యాప్తంగా ఉన్న నాయకులు పాల్గొన్నారు. సిఐటియు అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్ర కుమార్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఓబులు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులు, శ్రామికుల హక్కులు హరింప బడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల శ్రమను కార్పొరేట్ సంస్థలకు దోచి పెడుతోందని ఆగ్రహం వ్యక్తంచేశారు. కష్టం కార్మికులది.. సంపద కార్పొరేట్లది అన్న చందంగా కేంద్రంలోని మోదీ ప్రభుత్వ విధానాలు అమలు చేస్తుందని విమర్శించారు. 44 కార్మిక చట్టాలను మార్పు చేసి నాలుగు కోడ్‌లుగా తీసుకొచ్చి వెట్టిచాకిరీ వ్యవస్థలోకి కార్మికులను నెట్టివేస్తోందన్నారు. ప్రభుత్వ సంస్థలను ప్రయివేటుపరం చేస్తూ కార్పొరేట్లకు ప్రజల సంపదను దోచిపెడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాల అనుసరిస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించే మేధావులు, కవులు, రచయితలపై దేశద్రోహం కింద కేసులు బనాయిస్తోందన్నారు. ప్రశ్నించే గొంతుకలను నొక్కివేయాలని చూడడం దుర్మార్గమైన చర్య అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా మోదీ ప్రభుత్వం ఆదేశాలను అమలు చేస్తూ కార్మిక రంగానికి ద్రోహం చేస్తోందని విమర్శించారు. రాయలసీమలో ఉపాధి కల్పించే పరిశ్రమలు ఏర్పాటు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు. రాయలసీమలో ఖనిజ సంపద ఆధారిత పరిశ్రమలు, పండ్ల తోటల పరిశ్రమలు ఏర్పాటు చేయాలన్నారు. బంగారు, వజ్రాలు, ఐరన్‌ఓర్, సున్నపురాయి తదితర ఖనిజ సంపద పరిశ్రమలనూ ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. కార్మిక వ్యతిరేక విధనాలు అవలంభిస్తున్న బిజెపిని గద్దె దించడానికి ఐక్య పోరాటాలే మార్గం అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అనంతపురం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం. నాగమణి, ఎస్. నాగేంద్ర కుమార్, శ్రీ సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి ఈఎస్.వెంకటేష్, సిఐటియు కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిబాబు, నంద్యాల జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యేసు రత్నం, నాగరాజు, అన్నమయ్య జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్.చంద్రశేఖర్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌కెయులో అడల్ట్ కోర్సును కొనసాగించాలి

ఎమ్మెల్సీ లక్ష్మణరావుకు ఎస్‌ఎఫ్‌ఐ నాయకుల వినతి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో ఎంఏ అడల్ట్ ఎడ్యుకేషన్ కొనసాగించాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శివ, ఓతురు పరమేష్ డిమాండ్ చేశారు. శనివారం విజయవాడలో ఉమ్మడి కృష్ణా గుంటూరు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్‌కెయులో విసి రామకృష్ణారెడ్డి నియంతృత్వ పరిపాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు. విసి ఛార్జి తీసుకున్న రోజు నుంచి యూనివర్సిటీలో అనేక సమస్యలు ఉన్నప్పటికీ ఆ సమస్యలను గాలికి వదిలేసి వివాదాస్పద అంశాలను తెరపైకి తీసుకొస్తున్నారని తెలిపారు. యూనివర్సిటీలో ప్రశ్నించే తత్వం ఉన్న ఎల్.ఎల్.బి కోర్స్ రద్దు చేస్తామని గత సంవత్సరం సర్క్యులర్ జారీ చేశారని తెలిపారు. ఎల్.ఎల్.బి రద్దుకు వ్యతిరేకంగా మేధావులు, విద్యార్థి సంఘాలు వ్యతిరేకించిన తర్వాత ఆ రకమైన ఆలోచనను ఉపసంహరించుకున్నారని తెలిపారు. అలాగే మత్యుంజయ మోమం జరుపుతానని గెస్ట్ ఫ్యాకల్టీతో, ప్రొఫెసర్లతో డబ్బులు వసూలు చేసి మత్యుంజయ హోమం నిర్వహిస్తానని సర్క్యులర్ చేసిన సందర్భంలో మేధావులు, విద్యార్థి సంఘాలుగా ప్రశ్నిస్తే ఆ విధానాన్ని ఉపసంహరించుకున్నారని గుర్తు చేశారు. ఇప్పుడు అడల్ట్ ఎడ్యుకేషన్ పీజీ కోర్సును రద్దు చేశారన్నారు. విద్యార్థులు ఎంఏ అడల్ట్ ఎడ్యుకేషన్ చదవడానికి అవకాశం లేదని మొదటి కౌన్సిలింగ్ సర్క్యులర్ జారీ చేశారని తెలిపారు. విసి ఏమైనా ఆలోచన జ్ఞానం ఉంటే ఇప్పటికే యూనివర్సిటీ హాస్టల్లో కనీసం తాగడానికి మంచి నీరు కరెంటు సదుపాయం, మౌలిక వసతులు లేక విద్యార్థులు అనేకమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమస్యలను పట్టించుకోకున్నట్టుగా విద్యార్థులు చదువుకోవడానికి అవకాశం ఉన్నటువంటి ఎంఏ అడల్ట్ ఎడ్యుకేషన్ రద్దు చేస్తానని చెప్పడం దౌర్భాగ్యమైన విషయం అన్నారు. యూనివర్సిటీలో 32 పీజీ కోర్సులు ఉంటే వాటిలో 1016 సీట్లు ఉంటే మొదట జరిగినటువంటి కౌన్సిలింగ్‌లో కేవలం 361 సీట్లు మాత్రమే భర్తీ అయ్యాయని, ఇంకా 803 సీట్లు మిగిలిపోయాయని తెలిపారు. యూనివర్సిటీలో విసి పరిపాలన వల్ల పీజీలో ఉన్న సీట్లను కూడా మిగిలిపోతున్నాయని తెలిపారు. విసి రామకృష్ణారెడ్డి యూనివర్సిటీలో నియంతృత్వ విధానాన్ని విరమించుకోవాలన్నారు. అలాగే కావున విసీ ఎంఏ అడల్ట్ ఎడ్యుకేషన్ కోర్స్‌ని కొనసాగించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్సీ లక్ష్మణ్‌రావుకు విజ్ఞప్తి చేశారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్సీ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బోత్స సత్యనారాయణ, ఉన్నత విద్యా కమిషన్ ఛైర్మన్ హేమచంద్రారెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు వైటిసి.రమేష్, శివ, రజిత, భీమేష్ తదితరులు పాల్గొన్నారు.



ఉమ్మడి కృష్ణా గుంటూరు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావుకు వినతిపత్రం సమర్పిస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

ప్రగతిశీల విమర్శకుడు ఆచార్య 'రాచపాలెం'

◆ సాహిత్య రంగంలో ఆయన కృషి అభినందనీయం ◆ రాచపాలం 'విమర్శాపునర్నవం' ఆవిష్కరణలో పలువురు వక్తలు

ప్రజాశక్తి-అనంతపురం

ప్రగతిశీల విమర్శకుడు ఆచార్య రాచపాలెం చంద్రశేఖర్‌రెడ్డి అని, ఆయన తెలుగు సాహిత్య రంగంలో చేసిన కృషి అభినందనీయమని పలువురు కొనియాడారు. అనంతపురం ప్రభుత్వ కళాశాలలోని డ్రామా హాలులో శనివారం నాడు సుప్రసిద్ధ సాహిత్య విమర్శకుడు, కవి, కేంద్రసాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత ఆచార్య రాచపాళెం చంద్రశేఖర్ రెడ్డి పుస్తకాలు మన నవలలు (సాహిత్య విమర్శ), మన కథానికలు (సాహిత్య విమర్శ)లతో పాటు విమర్శాపునర్నవం ప్రత్యేక సాహిత్య సంచిక ఆవిష్కరణ కార్యక్రమాలను నిర్వహించారు. 'మన నవలలు' సాహిత్య విమర్శను జూలూరు ఆవిష్కరించారు. రాచపాళెం 50 ఏళ్ల సాహిత్య జీవిత కృషి 'విమర్శ పునర్నవం' ప్రత్యేక సంచికను ఎస్‌కెయు విసి మాచిరెడ్డి రామకష్ణారెడ్డి ఆవిష్కరించారు. రాచపాళెం సాహిత్య కషిపై "విమర్శపునర్నవం"ప్రత్యేక సంచికను శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఆచార్య కొలకలూరి మధుజ్యోతి పరిచయం చేశారు. విమర్శ పునర్నవం ప్రధాన సంపాదకుడు డా.కే.నాగేశ్వరాచారి నివేదికను సమర్పించారు. 'మన నవలలు' సాహిత్య విమర్శను వరంగల్ తెలుగు అధ్యాపకుడు డా॥వి.సంపత్ రెడ్డి పరిచయం చేశారు. ఈ పుస్తకాన్ని కె.చెంచురెడ్డి దంపతులకు అంకితమిచ్చారు. మన కథానికలు సాహిత్య విమర్శను వైఎస్‌ఆర్ జీవిత సాఫల్య పురస్కార గ్రహీత డా॥శాంతినారాయణ ఆవిష్కరించారు. తెలుగు అధ్యాపకుడు డా॥బావికాటి రాఘవేంద్ర పరిచయం చేశారు. ఈ పుస్తకాన్ని మదనమోహనరెడ్డి దంపతులకు అంకితమిచ్చారు. మధ్యాహ్నం "వర్తమాన తెలుగు సాహిత్య విమర్శ – వివిధ ధోరణులు" అనే అంశంపై చర్చా సదస్సు జరిగింది. అనంత అరసం జిల్లా అధ్యక్షుడు బీ.ఈశ్వర్ రెడ్డి ఈ చర్చా సదస్సుకు అధ్యక్షత వహించారు. వీక్షణం సంపాదకుడు ఎన్.వేణుగోపాల్ ప్రధాన ప్రసంగంతో చర్చా సదస్సు ఆసక్తికరంగా జరగింది. ఉదయం జరిగిన పుస్తకావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విసి రామకష్ణారెడ్డి మాట్లాడుతూ తెలుగుజాతి గర్వించదగ్గ సాహితీవేత్తలలో గొప్ప విమర్శకులుగా రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి ఎప్పటికీ గుర్తుంటారన్నారు. రాయలసీమ సాహిత్యంపై రాచపాలెం ఉత్తమ విమర్శ గ్రంథాలు రచించారన్నారు. తెలంగాణ సాహిత్య అకాడమీ అధ్యక్షులు జూలూరు గౌరీశంకర్ మాట్లాడుతూ అనంతమైన తెలుగు సాహిత్య రంగానికి మకుటం ఆచార్య రాజుపాలెం చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. రాచపాలెం విమర్శనాస్త్రం ఎంతోమందిని ఆలోచింపజేసిందని చెప్పారు. ఆచార్య రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ 'మన నవలలు, మన కథానికలు' అనే రెండు విమర్శగ్రంథాలు గత 50 ఏళ్ల తన సాహిత్యకషి మీద అనేకమంది విమర్శకులు రచించిన విశ్లేషణాత్మక వ్యాసాల సంకలనం "విమర్శాపునర్నవం" అన్నారు. ఎస్‌ఆర్.కన్‌స్ట్రక్షన్స్ దువ్వూరి సంజీవరెడ్డి, ఆచార్య వి.రెడ్డెప్పరెడ్డి ఈ పుస్తకాల ప్రచురణకర్తలుగా రూపొందించినట్లు తెలిపారు. సమసమాజ స్థాపనకు నాంది పలకాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం సభ్యులు ఆచార్య గాజులపల్లి రామచంద్రారెడ్డి, నవలా, కథారచయిత బండి నారాయణ స్వామి, సాహితీసామాజిక రాజకీయ విశ్లేషకులు తెలకపల్లి రవి, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు డా॥ఎం.గేయానంద్, సిపిఎం అనంతపురం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డా॥ఎసిఆర్.దివాకర రెడ్డి, ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం అనంతపురం జిల్లా శాఖ అధ్యక్షులు, బి.ఈశ్వరరెడ్డి, ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి వల్లూరు శివప్రసాద్, ప్రముఖ సాహితీవేత్తలు రచయితలు కవులు ఏలూరు వెంగ్గన్న, జూటూరు షరీఫ్, చంశాస్త్రి, రియాజుద్దీన్ డాక్టర్ నగరూరు రసూల్, నానీల నాగేంద్ర, యోగ శిక్షకురాలు కటకం కష్ణవేణి పాల్గొన్నారు.

పుస్తకావిష్కరణ కార్యక్రమంలో రాచపాలెం దంపతులను సత్కరిస్తున్న రచయితలు

మాతాశిశు మరణాలను తగ్గించాలి : డిఎంహెచ్‌ఒ

ప్రజాశక్తి-అనంతపురం

జిల్లాలో మాతా, శిశు మరణాలను పూర్తిగా నివారించేందుకు కృషి చేయాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారిణి ఇబి.దేవి సూచించారు. శనివారం గతమాసంలో జిల్లాలో జరిగిన 2 మాతా, ఆరుగురు శిశుమరణాలకు కారణాలను సంబంధింత డాక్టర్లు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాతా,శిశుమరణాలు నివారించాలన్నారు. ముఖ్యంగా ఆసుపత్రుల్లో ఎక్కడైనా మాతా, శిశు మరణాలున సంభవిస్తే కారణాలను తెలుసుకుని మున్ముందు జరగకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించాలన్నారు. ముఖ్యంగా ప్రతి గర్భిణీ స్త్రీని 12 వారాలలోపు రిజిస్ట్రర్ చేసుకోవడంతోపాటు ఆమెకు అన్నిరకాల వైద్య పరీక్షలు అందించాలని సూచించారు. ఏ తల్లీ ప్రసవ అనంతరం అధిక రక్తస్రావంతో మరణించకూడదన్నారు. ప్రమాదకర లక్షణాలు ఉన్న గర్భిణుల పట్ల జాగ్రతలు తీసుకుంటూ సుఖ ప్రసవం జరిగేలా చూడాలని ఆదేశించారు. అలాగే ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కనీసం 10 డెలివరీలు చేయాలని సూచించారు. ప్రతి కాన్పు కేసు జిల్లా ఆసుపత్రికి పంపడం వల్ల అన్ని రకాలుగా ఇబ్బంది కలుగుతుందని తెలిపారు. అవసరాన్ని బట్టి 108, 104, తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాలను వాడుకోవాలని కోరారు. నోడల్ ఆఫీసర్ డాక్టర్ యుగంధర్ మాట్లాడుతూ రక్తహీనత ఉన్నా, గుండె సంబంధిత సమస్యలు ఉన్నా, తక్కువ ఎత్తు, కాన్పుకూ కాన్పుకు ఎక్కువ సమయం ఉన్నా, తల్లి గర్భంలో ఉమ్మ నీరు తక్కువ ఉన్నా, బిడ్డ పెరుగుదల లేకపోయినా, హైరిస్క్ గర్భిణులను గుర్తించి ప్రత్యేక వైద్యసేవలు అందించాలని కోరారు. ప్రతి వంద మంది గర్భిణుల్లో 10 నుంచి 15 మంది హైరిస్క్ గర్భిణులు ఉంటారన్నారు. అలాంటి వారిని మనం గుర్తించాలన్నారు. ప్రతి గర్భిణీ వారి సంబంధీకులతో మాట్లాడి బర్త్‌ప్లాన్ చేయాలన్నారు. ఊహించిన ప్రసవ తేదీకి మూడు రోజుల ముందే ఆసుపత్రిలో చేర్పించాలన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ఆసుపత్రి చిన్న పిల్లల వైద్యులు శంకర్‌నారాయణ, డాక్టర్ నిసార్ బేగం, డిప్యూటీ హెల్తాఫీసర్ గంగాధర్, ఎంపిహెచ్‌ఇఒ లక్ష్మన్న, ఎంపిహెచ్‌ఎస్ హేమలత, హెచ్‌ఇ సుబ్రమణ్యం, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారిణి ఇబి.దేవి

ఐదు పొరల నమూనా లాభదాయకం

ఎఎఫ్ ఎకాలజీ సదస్సులో రీసోర్స్‌పర్సన్ హుమయూన్

ప్రజాశక్తి-అనంతపురం

ఐదు పొరల పంటల సాగు ఎంతో లాభదాయకమని, నిరంతరాయంగా రైతుకు ఆదాయం వస్తుందని ఎఎఫ్ ఎకాలజీ రిసోర్సుపర్సన్ హుమయూన్ తెలిపారు. శనివారం నాడు కళ్యాణదుర్గంలో అగ్రిఫారెస్ట్రీపై రైతులతో ఎఎఫ్ ఎకాలజీ ఆధ్వర్యంలో సదస్సు జరిగింది. ఈ సదస్సులో పాల్గొన్న రిసోర్సుపర్సన్ హుమయూన్ మాట్లాడుతూ ఎఎఫ్ ఎకాలజీ ఆధ్వర్యంలో నడుస్తున్న ఐదు అంచెల వ్యవసాయ సాగు పద్ధతి రైతులకు ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. నిరంతరాయంగా రైతుకు ఈ పద్ధతిల ఆదాయం లభిస్తుందని వివరించారు. మొదటి ఐదేళ్లలో చెట్లు మరియు పంటలు మొదటి మూడు పొరలు ఆదాయన్నిస్తాయన్నారు. ఆ తరువాత ఐదేళ్లు దాటిన చెట్లు ఫలానికొస్తాయన్నారు. తద్వారా నిరంతరాయంగా రైతుకు ఆదాయం వస్తుందన్నారు. సే ట్రీస్ ప్రతినిధి కె.వెంకట హెూమేంద్ర, ఎఎఫ్ ఎకాలజీ అగ్రికల్చర్ స్పెషలిస్టు ఎన్.వీరభద్రారెడ్డి మామిడి, జామూన్, ఉసిరి చెట్లను కత్తిరించడంపై రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎఎఫ్ ఎకాలజీ మండల టీమ్ లీడర్లు అరుణ్‌కుమార్, భవాని, ఎస్.రమేష్, ఒబులపతి పాల్గొన్నారు

చంద్రబాబుపై కుట్ర

శింగనమల : ప్రజాక్షేత్రం నుంచి టిడిపి అధినేత చంద్రబాబును దూరం చేసేందుకు సిఎం జగన్‌రెడ్డి కుట్ర చేస్తున్నారని ఆ పార్టీ బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎం.ఆదినారాయణ శనివారం ఒక ప్రకటనలో ఆరోపించారు. ప్రజా నాయకుడు చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించి 36 రోజులుగా జైలుకే పరిమితం చేశారన్నారు. 40 ఏళ్లకుపైగా రాజకీయ జీవితం, 14 ఏళు సీఎంగా పని చేసిన వ్యక్తిని అన్యాయంగా అరెస్టు చేయడమే కాకుండా సౌకర్యాలు కల్పించకుండా ఇబ్బంది పెడుతున్నారన్నారు. తాడేపల్లి ప్యాలెస్ డైరెక్షన్‌లో ఇదంతా కావాలనే చేస్తున్నారన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. చంద్రబాబుని తక్షణమే సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో చేర్పించాలని కోరారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా విద్యాశాఖాధికారి నాగరాజు

పునాది స్థాయిలో మంచి విద్యాబోధన చేయాలి

జిల్లా విద్యాశాఖాధికారి నాగరాజు

ప్రజాశక్తి-అనంతపురం సిటీ

అంగన్‌వాడీ కేంద్రాల్లో మూడు నుంచి ఐదేళ్లలోపు వయస్సు ఉన్న పిల్లలకు పునాది స్థాయిలోనే మంచి విద్యాబోధన చేయాలని డిఇఒ నాగరాజు సూచించారు. అంగన్‌వాడీ వర్కర్లకు శిక్షణ ఇచ్చేందుకు జిల్లాస్థాయిలో డిఆర్‌పిలకు ఏర్పాటు చేసిన శిక్షణ శనివారం ముగిసింది. ఈ సందర్భంగా డిఇఒ మాట్లాడుతూ శిక్షణలో నేర్చుకొన్న అంశాలను మండలాల్లో అంగన్‌వాడీ కార్యకర్తలకు సమర్థవంతంగా అందించాలని సూచించారు. ఎందుకంటే పునాది స్థాయిలో పిల్లలకు అక్షరాలు, అంకెలు బాగా నేర్పిస్తే ఉన్నత తరగతుల్లో అభ్యాసం సులభంగా ఉంటుందన్నారు. అలాగే ఎంపిక చేసిన పాఠశాలల్లో 3,6,9 తరగతుల పిల్లలకు నవంబర్ 3వ తేదీన స్టేట్ ఎడ్యుకేషనల్ అసెస్మెంట్ సర్వే (ఎస్ఇఎస్) జరుగుతుందన్నారు. దసరా సెలవుల తర్వాత పిల్లలతో బాగా ప్రాక్టీస్ చేయించి రాష్ట్రస్థాయిలో జిల్లాను ఉన్నత స్థానంలో నిలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈఆర్‌టి ప్రతినిధి కేశవరెడ్డి, డైట్ ప్రిన్సిపాల్ రామకృష్ణ, ఐసీడీఎస్ పీడీ శ్రీదేవి, ఎఎంఒ చంద్రశేఖర్‌రెడ్డి, జిసిడిఒ మహేశ్వరి, నలుగురు ఎంఇఒలు, అసిస్టెంట్ ఎఎంఒలు పాల్గొన్నారు.

రేకులకుంటలో స్పెయిన్ బృందం

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

మండల పరిధిలోని రేకులకుంట గ్రామాన్ని స్పెయిన్ బృందం సభ్యులు ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా స్థానికులు స్పెయిన్ బృందానికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో ఆర్డీటీ సంస్థ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు. ముఖ్యంగా హార్టికల్చర్, బిందుసేద్యం, చెక్‌డ్యామ్ నిర్మాణాలు, పాడి పరిశ్రమ, అడవుల అభివృద్ధికి సంబంధించిన అభివృద్ధి పనులను పరిశీలించి రైతులతో ఇష్టాగోష్టి నిర్వహించారు. ఈ సదర్భంగా ఆర్‌డిటి చేపట్టిన వివిధ కార్యక్రమాలకు సంబంధించిన అభివృద్ధి పురోగతి, సంస్థ ద్వారా ఆర్థిక స్వావలంబన పొందిన సభ్యుల ద్వారా స్వయాన స్పెయిన్ బృందం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ డైరెక్టర్ భీమలింగప్ప, ఎకాలజీ సెక్టార్ టీం లీడర్ నరసింహులు, ఎస్‌టిఒ వెంకటనారాయణ, సీడీసీలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

రైతులు, ప్రజల అభివృద్ధిని తెలుసుకుంటున్న స్పెయిన్ బృందం

చైతన్యకాలనీలో మౌలిక వసతులు కల్పించాలని వినతి

అనంతపురం : అనంతపురం రూరల్ మండలం పరిధిలోని రుద్రంపేట పంచాయతీలోని చైతన్యకాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని సిపిఎం నాయకులు కోరారు. ఈమేరకు శనివారం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. కాలనీలో మురికి కాలువలు, రోడ్లు, నీటి కొళాయిలు ఏర్పాటు చేయాలని కోరారు. ఇందుకు ఎమ్మెల్యే స్పందిస్తూ ఆయా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రుద్రంపేట పంచాయతీ సిపిఎం కన్వీనర్ ఎస్.ఎ.లతీఫ్, నాయకులు మద్దన్న, ఓబులేసు, ఓంకార్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు బొకే అందజేస్తున్న సిపిఎం నాయకులు

ప్రీ రిపబ్లిక్ పరేడ్‌కు ఎస్ఎస్‌బిఎన్ విద్యార్థిని

కె.వందనాబాయి

అనంతపురం : నగరంలోని ఎస్ఎస్‌బిఎన్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-1 విద్యార్థిని కె.వందనాబాయి ప్రీ రిపబ్లిక్ పరేడ్‌కు ఎంపికయ్యారు. శ్రీకృష్ణదేవరాయల విశ్వవిద్యాలయం పరిధిలో 104 కళాశాలల్లో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఉండగా ఇందులో ఢిల్లీలో జరగబోవు రిపబ్లిక్ డే దినోత్సవానికి సంబంధించి జిల్లాలో నలుగురు విద్యార్థులు మాత్రమే ఎంపికయ్యారన్నారు. వీరిలో ఎస్ఎస్‌బిఎన్ విద్యార్థిని ఉండటం గమనార్హమన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నగరూరు రసూల్ విద్యార్థుల్లో స్ఫూర్తి నింపుతూ సామాజిక దృక్పథం పైపు నడిపిస్తుండటం కారణంగానే విద్యార్థులు రాణిస్తున్నారని పలువురు అధ్యాపకులు హర్షిస్తున్నారు. కాగా ప్రీ రిపబ్లిక్ డేకు అర్హత పొందేందుకు నవంబర్ 1 నుంచి 10వ తేదీ వరకూ విజయవాడలో జరిగే శిక్షణకు వందనాబాయి వెళ్లనున్నట్లు తెలిపారు. శిక్షణ పూర్తయిన తర్వాత జనవరి 26న రిపబ్లిక్ డే నేపథ్యంలో రాష్ట్రపతి ముందు జరిగే గణతంత్ర వేడుకల్లో పాల్గొనే అవకాశం ఉంది. వందనాబాయి జాతీయ వేడుకలో భాగస్వామ్యం కావాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.ప్రభాకర్‌రాజు, కార్యదర్శి డాక్టర్ కె.నిర్మలమ్మ, అధ్యక్షులు పివి.రమణారెడ్డి కరస్పాండెంట్‌రెడ్డి, అధ్యాపకులు, సిబ్బంది ఆశాభావం వ్యక్తపరిచారు.

Before the Hon'ble Permanent Lok Adalat for Public Utility Services, ANANTHAPURAMU, A.P.
Permanent Lok Adalat Case No.46/2023
Between :
The Ananthapuram Co-Operative Urban Bank Ltd.Rep.by Chief Executive Officer, D.No.10-446, Subhash Road Ananthapuram Town- 515001. (A.P)
...Applicant
And
1) Sri. Mekala Ravi Babu
2) Smt.Guggalla Jayalakshmi @ M.Jayalakshmi
...Respondents
Notice to Respondent No:1 & 2
R1: Sri.Mekala Ravi Babu S/o Mekala Lakshmi Narayana, aged 42 years, Hindu, Sarees business, R/o D.No. 13-3-245, Srinivasa Nagar, Ananthapuramu - 515001. Mobile:7090577999
R2: Smt. Guggalla Jayalakshmi @ M.Jayalakshmi W/o Mekala Ravi Babu, aged 31 years, Hindu, R/o D.No.13-3-245, Srinivasa Nagar, Ananthapuramu - 515001.
పై నెంబరు కేసులో ఒకటవ మరియు రెండవ రెస్పాండెంట్లు అయిన మీ పేరున నిమిత్తం 16/11/2023 వ తేదీ ఉదయం 10:30 గంటలకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై మీపైనా ఆక్షేపణలు తెలుపుకొనవలెను.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
బి.సత్యనారాయణ రెడ్డి, న్యాయవాది, అనంతపురం, సెల్:9849665596

Before the Hon'ble Permanent Lok Adalat for Public Utility Services, ANANTHAPURAMU, A.P.
Permanent Lok Adalat Case No.43/2023
Between :
The Ananthapuram Co-Operative Urban Bank Ltd.Rep.by Chief Executive Officer, D.No.10-446, Subhash Road Ananthapuram Town- 515001. (A.P)
...Applicant
And
1) Sri. Mallela Vinay Kumar
2) Sri.Mallela Venkata Ramudu ...Respondents
Notice to Respondent No: 2
R2: Sri.Mallela Venkata Ramudu S/o Mallela Anjanappa aged 65 years, Hindu, R/o D.No.4-1-572, Indira Nagar, 6th Road, MG Brothers Back Side, Ananthapuramu-515001.
పై నెంబరు కేసులో రెండవ రెస్పాండెంట్ అయిన మీ పేరున నిమిత్తం 16/11/2023 వ తేదీ ఉదయం 10:30 గంటలకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై మీపైనా ఆక్షేపణలు తెలుపుకొనవలెను.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
బి.సత్యనారాయణ రెడ్డి, న్యాయవాది, అనంతపురం, సెల్:9849665596

Before the Hon'ble Permanent Lok Adalat for Public Utility Services, ANANTHAPURAMU, A.P.
Permanent Lok Adalat Case No.29/2023
Between :
The Ananthapuram Co-Operative Urban Bank Ltd.Rep.by Chief Executive Officer, D.No.10-446, Subhash Road Ananthapuram Town- 515001. (A.P)
...Applicant
And
1) Sri.Mugathi Allabhakash Khan
2) Sri.Chakala Veeranjaneyulu
...Respondents
Notice to Respondent No:1 & 2
R1: Sri.Mugathi Allabhakash Khan S/o Mugathi Hasan Khan, aged 53 years, Muslim, Fast Food Center business, R/o D.No. 1-3-440, Rangaswami Nagar, Ananthapuramu -515001. Mobile: 9652907196
R2: Sri.Chakala Veeranjaneyulu S/o Chakala Ramudu, aged 43 years, Hindu, R/o 28-541, Ramana Ramesh Stree, Opp. Power House, Ananthapuramu - 515001.
పై నెంబరు కేసులో ఒకటవ మరియు రెండవ రెస్పాండెంట్లు అయిన మీ పేరున నిమిత్తం 6/11/2023 వ తేదీ ఉదయం 10:30 గంటలకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై మీపైనా ఆక్షేపణలు తెలుపుకొనవలెను.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
బి.సత్యనారాయణ రెడ్డి, న్యాయవాది, అనంతపురం, సెల్:9849665596

Before the Hon'ble Permanent Lok Adalat for Public Utility Services, ANANTHAPURAMU, A.P.
Permanent Lok Adalat Case No.31/2023
Between :
The Ananthapuram Co-Operative Urban Bank Ltd.Rep.by Chief Executive Officer, D.No.10-446, Subhash Road Ananthapuram Town- 515001. (A.P)
...Applicant
And
1) Sri. Kurugodu Kavitha
2) Sri.Madiga Prasad
...Respondents
Notice to Respondent No:1
R1: Smt.Kurugodu Kavitha W/o Kurugodu Mallikarjuna, aged 34 years, Hindu, Egg Center R/o D.No. 12-4-380, Obuladevara Nagar, Ananthapuramu
పై నెంబరు కేసులో ఒకటవ రెస్పాండెంట్ అయిన మీ పేరున నిమిత్తం 8/11/2023 వ తేదీ ఉదయం 10:30 గంటలకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై మీపైనా ఆక్షేపణలు తెలుపుకొనవలెను.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
బి.సత్యనారాయణ రెడ్డి, న్యాయవాది, అనంతపురం, సెల్:9849665596

కరువుపై కసరత్తు ఏదీ?

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ఉమ్మడి అనంతపురం జిల్లాలో కరువు మేఘాలు కమ్ముకొచ్చాయి. ఇప్పటికే ఆగస్టు వర్షాభావంతో రైతులు పంటల సాగు నామమాత్రంగానే చేశారు. వర్షాభావ పరిస్థితులు అక్టోబరులోనూ కొనసాగుతున్నాయి. చినుకు జాడలేకపోవడంతో రబీ పంటల సాగు ప్రశ్నార్థకమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. అక్టోబరు మాసం ప్రారంభమై 12 రోజులు పూర్తయింది. ఇప్పటి వరకూ ఆత్మకూరు, కూడేరు మండలాల్లో మినహా తక్కిన 24 మండలాల్లోనూ చినుకు జాడలేదు. జూన్ నుంచి సెప్టెంబర్ వరకూ నైరుతీ రుతుపవనాల ద్వారా వర్షాల్లేక, అక్టోబర్ నుంచి ఈశాన్య రుతుపవనాలు వీస్తాయి. నైరుతీ రుతుపవనాల కాలంలో గతేడాది 33 రోజులు వర్షం పడిన రోజులు నమోదవగా ఈ ఏడాది 31 రోజులు వర్షం పడిన రోజులు జిల్లాలో నమోదయ్యాయి. సాధారణంగా రబీ పంట నల్లరేగడి నేలల్లోనే జిల్లాలో సాగవుతాయి. ఇవి తాడిపత్రి గుంతకల్లు, ఉరవకొండ ప్రాంతాల్లోనే అత్యధికంగా ఉంది. ఈ ప్రాంతాల్లోనూ చినుకు జాడలేదు. దీంతో రబీ సాగు సైతం ప్రశ్నార్థకమయ్యే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఇంకో వైపు వర్షాభావంతో ఆయకట్టు ప్రాంతాల్లోనైనా పంటలు పండుతాయని ఆశిస్తే ఆ ఆశలు కూడా గత వారం నుంచి ఆవిరయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి. జిల్లాకు సాగునీటిని అందించే ప్రధాన ప్రాజెక్టులైన తుంగభద్ర, శ్రీశైలం జలాశయాల్లో నీటిమట్టం పడిపోయింది. తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువకు నవంబరు నెలలో నీరు నిలిచిపోయే అవకాశమున్నట్టు అధికారులు చెబుతున్నారు. ఇక శ్రీశైలం నుంచి వచ్చే హంద్రీనీవాకు అక్టోబరు ఆఖరుతోనూ నీళ్లు నిలిచిపోనున్నాయి. దీంతో ఆయకట్టు రైతుల్లోనూ ఆందోళన నెలకొంది. సాధారణంగా వచ్చినట్టుగానే ఈసారి నీళ్లు వస్తాయని భావించి పంటలు సాగు చేసిన రైతులకు నీరు రాదన్న విషయం ఆలస్యంగా తెలియడంతో ఇబ్బందులు పడుతున్నారు. దీన్ని ఏ రకంగా అధికమించి రైతులను ఆదుకోవచ్చునన్న ఆలోచన చేస్తున్న దాఖలాలు పాలకుల్ల కనిపించడం లేదు. రాజకీయపరమైన అంశాలపై తప్ప కరువు పరిస్థితులపై సమీక్షిస్తున్న వారు లేరు. మరోవైపు తాగునీటి సమస్య కూడా తీవ్రమవుతోంది. గుత్తి తదితర ప్రాంతాల్లో ఖాళీ బిందెలతో మహిళలు ఆందోళనలు సైతం చేపట్టారు. వర్షాభావం ఇదే రకంగా కొనసాగితే మరికొన్ని గ్రామాల్లో తాగునీటి ఇక్కట్లు ఎదురయ్యే సూచనలున్నాయి. ఎందుకంటే భూగర్భజలాలు పడిపోతున్నాయి. అటు సాగు, ఇటు తాగునీటి ఇబ్బందులు రెండు స్పష్టంగా కళ్లముందు కనిపిస్తున్నాయి. దీన్ని అధిగమించేందుకు ప్రణాళికలేవి కనిపించడం లేదు. రాజకీయంగా టిడిపి నిరసనలు కొనసాగుతూనే ఉన్నాయి. చంద్రబాబు అరెస్టును వ్యతిరేకిస్తూ ఆందోళనలు దీక్షలు చేపడుతున్నారు. అనంతపురం జిల్లా నుంచి సైకిల్ యాత్రను సైతం చేపట్టారు. ఇక ఈవారంలో కృష్ణా ట్రిబ్యునల్ గెజిట్‌నోటిఫికేషన్‌పైనా చర్చ నడుస్తోంది. ప్రస్తుతమిచ్చిన నోటిఫికేషన్‌ను పున: సమీక్షించాలని పలు ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. దీనిపైనా చర్చా వేదిక ద్వారా విన్నపాలు వినిపించే ప్రయత్నం చేస్తున్నారు. సిపిఎం ఆధ్వర్యంలో తుంగభద్రపై అనంతపురం నగరంలో సదస్సు జరుగగా, ఈ వారంలో పెనుకొండలో భూ పంపిణీపై రాష్ట్ర సదస్సును నిర్వహించారు. సత్యసాయి జిల్లాలో చిలమత్తూరులో గత కొన్నిరోజులుగా ఇళ్ల పట్టాలపై పోరాటం సాగిస్తున్నారు. గుడిసెలు తొలగించినందుకు నిరసనగా తహశీల్దారు కార్యాలయంలోనే స్నానాలు, ఆహారం, నిద్ర చేశారు. పేదలందరికీ ఇంటి స్థలమిస్తామన్న ప్రభుత్వం ఆచరణలో ఇక్కడ ఇవ్వాలని పేదలు డిమాండ్ చేస్తున్నారు. సత్యసాయి జిల్లాలో జరిగిన ఈ పోరాటం చర్చనీయాంశమైంది.

అనంత వీక్షణం

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

ట్రాఫిక్ సీఐ వెంకటేష్‌నాయక్

ప్రజాశక్తి-అనంతపురం క్రైం

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ వెంకటేష్‌నాయక్ హెచ్చరించారు. ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు నగర డీఎస్పీ ప్రసాదరెడ్డి పర్యవేక్షణలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు పలు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఇందులో భాగంగా శనివారం నగరంలోని పలు కూడళ్లలో వాహనదారులు రాంగ్ రూట్లో వెళ్లకుండా బారికేడ్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇనుప రేకులతో ఏర్పాటు చేసిన బారికేడ్లను ఇష్టానుసారం జరిపి రాంగ్ రూట్లో వెళ్తున్న కారణంగా పక్కా ప్రణాళికతో సిమెంట్ దిమ్మెలతో డివైడర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వాహనదారులు ప్రమాదాల బారిన పడకుండా అప్రమత్తం చేసే విధంగా నగరంలోని పలుప్రాంతాల్లో సూచిక బోర్డులను ఏర్పాటు చేశామన్నారు. వీటితోపాటు వాహనదారులను చైతన్య పరిచే విధంగా మద్యం సేవించి వాహనాలు నడపరాదు, హెల్మెట్ ధరించాలి, మైనర్లకు వాహనాలు ఇవ్వరాదు, సీటు బెల్టు ధరించి వాహనాలు నడపవలెను వంటి స్లోగన్లతో కూడిన ఫ్లెక్సీలు నగరంలోని అన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేశామన్నారు. ప్రజలు, వాహనదారులు ఈ నిబంధనలు పాటించి ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

జెసిబితో సిమెంట్ దిమ్మెలతో డివైడర్లను ఏర్పాటు దృశ్యం

రాష్ట్రస్థాయి పోటీలకు బుక్కరాయసముద్రం విద్యార్థులు

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

జిల్లాస్థాయి పాఠశాల క్రీడా ఎంపికల్లో అండర్-14, అండర్-17 బాల, బాలికల విభాగాల్లో బుక్కరాయసముద్రం పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పీడీ గోపాల్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాఫ్ట్‌బాల్, బేస్‌బాల్, జూడో, బాస్కెట్‌బాల్ పోటీల్లో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. అండర్-17 బాలికల విభాగంలో కీర్తన, పావని, పూజిత, బాలుర విభాగంలో శివ,వీరు, అండర్-14 బాలికల విభాగంలో ప్రశాంతి, బాలుర విభాగంలో బాబా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. అండర్-17 సాఫ్ట్‌బాల్‌లో శశి, మురళి, నారాయణస్వామి, శివ, పవన్, సంతోష్, చరణ్, బేస్‌బాల్‌లో ముఖేష్, శశి, ప్రవీణ్, అండర్-14 జూడో పోటీల్లో దర్శన్ తేజ, అండర్-17లో విష్ణు ఎంపికైనట్లు తెలిపారు. అలాగే అథ్లెటిక్స్ పోటీల్లో అండర్-17లో శశి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. విద్యార్థుల ఎంపిక పట్ల ప్రధానోపాధ్యాయులు వసుంధర, వ్యాయామ ఉపాధ్యాయులు గోపాల్‌రెడ్డి, లలితమ్మ, ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు.

విద్యార్థులను అభినందిస్తున్న బుక్కరాయసముద్రం పాఠశాల ఉపాధ్యాయులు

రాజశ్రీ ఉరవకొండ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
O.S.NO:44/2022
Between:
జి.శివప్ప ...వాది
మరియు
ఆదోని ఎర్రిస్వామి తండ్రి గురుదాసు, నింబగల్లు ...ప్రతివాది
Notice to Defendent
ఇందుమూలముగా ఆదోని ఎర్రిస్వామి తండ్రి గురుదాసు తెలియజేయడమేమనగా వాది నీపైన పై నెంబరులో ఉరవకొండ కోర్టులో దావా వేసినారు. వాయిదా 10/11/2023 వ తేదిన ఉన్నది. కావున నీవు ఆ రోజు ఉదయం 10:30 గంటలకు కోర్టు వారి యెదుట హాజరై నీవాదన వినిపించుకోవలసినది. లేనిచో దావా నీ పరోక్షముగా తీర్మానించబడును.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
యం.రాజశేఖర ప్రసాద్, (బాబు) బియస్సి, బి.ఎల్, అడ్వకేట్, ఉరవకొండ.

రాజశ్రీ ఉరవకొండ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
O.S.NO:80/2022
Between:
జి.తిమ్మప్ప ...వాది
మరియు
ఆదోని ఎర్రిస్వామి తండ్రి గురుదాసు, నింబగల్లు ...ప్రతివాది
Notice to Defendent
ఇందుమూలముగా ఆదోని ఎర్రిస్వామి తండ్రి గురుదాసు తెలియజేయడమేమనగా వాది నీపైన పై నెంబరులో ఉరవకొండ కోర్టులో దావా వేసినారు. వాయిదా 10/11/2023 వ తేదిన ఉన్నది. కావున నీవు ఆ రోజు ఉదయం 10:30 గంటలకు కోర్టు వారి యెదుట హాజరై నీవాదన వినిపించుకోవలసినది. లేనిచో దావా నీ పరోక్షముగా తీర్మానించబడును.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
యం.రాజశేఖర ప్రసాద్, (బాబు) బియస్సి, బి.ఎల్, అడ్వకేట్, ఉరవకొండ.

రాజశ్రీ ఉరవకొండ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
O.S.NO:78/2022
Between:
జి.గోవిందప్ప ...వాది
మరియు
ఆదోని ఎర్రిస్వామి తండ్రి గురుదాసు, నింబగల్లు ...ప్రతివాది
Notice to Defendent
ఇందుమూలముగా ఆదోని ఎర్రిస్వామి తండ్రి గురుదాసు తెలియజేయడమేమనగా వాది నీపైన పై నెంబరులో ఉరవకొండ కోర్టులో దావా వేసినారు. వాయిదా 10/11/2023 వ తేదిన ఉన్నది. కావున నీవు ఆ రోజు ఉదయం 10:30 గంటలకు కోర్టు వారి యెదుట హాజరై నీవాదన వినిపించుకోవలసినది. లేనిచో దావా నీ పరోక్షముగా తీర్మానించబడును.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
యం.రాజశేఖర ప్రసాద్, (బాబు) బియస్సి, బి.ఎల్, అడ్వకేట్, ఉరవకొండ.

రాజశ్రీ ఉరవకొండ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
O.S.NO:43/2022
Between:
జి.వెంకటస్వామి ...వాది
మరియు
ఆదోని ఎర్రిస్వామి తండ్రి గురుదాసు, నింబగల్లు ...ప్రతివాది
Notice to Defendent
ఇందుమూలముగా ఆదోని ఎర్రిస్వామి తండ్రి గురుదాసు తెలియజేయడమేమనగా వాది నీపైన పై నెంబరులో ఉరవకొండ కోర్టులో దావా వేసినారు. వాయిదా 10/11/2023 వ తేదిన ఉన్నది. కావున నీవు ఆ రోజు ఉదయం 10:30 గంటలకు కోర్టు వారి యెదుట హాజరై నీవాదన వినిపించుకోవలసినది. లేనిచో దావా నీ పరోక్షముగా తీర్మానించబడును.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
యం.రాజశేఖర ప్రసాద్, (బాబు) బియస్సి, బి.ఎల్, అడ్వకేట్, ఉరవకొండ.

రాజశ్రీ ఉరవకొండ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
O.S.NO:42/2022
Between:
జి.గురుమూర్తి ...వాది
మరియు
ఆదోని ఎర్రిస్వామి తండ్రి గురుదాసు, నింబగల్లు ...ప్రతివాది
Notice to Defendent
ఇందుమూలముగా ఆదోని ఎర్రిస్వామి తండ్రి గురుదాసు తెలియజేయడమేమనగా వాది నీపైన పై నెంబరులో ఉరవకొండ కోర్టులో దావా వేసినారు. వాయిదా 10/11/2023 వ తేదిన ఉన్నది. కావున నీవు ఆ రోజు ఉదయం 10:30 గంటలకు కోర్టు వారి యెదుట హాజరై నీవాదన వినిపించుకోవలసినది. లేనిచో దావా నీ పరోక్షముగా తీర్మానించబడును.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
యం.రాజశేఖర ప్రసాద్, (బాబు) బియస్సి, బి.ఎల్, అడ్వకేట్, ఉరవకొండ.

రాజశ్రీ ఉరవకొండ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
O.S.NO:85/2022
Between:
జి.వెంకటేశులు ...వాది
మరియు
ఆదోని ఎర్రిస్వామి తండ్రి గురుదాసు, నింబగల్లు ...ప్రతివాది
Notice to Defendent
ఇందుమూలముగా ఆదోని ఎర్రిస్వామి తండ్రి గురుదాసు తెలియజేయడమేమనగా వాది నీపైన పై నెంబరులో ఉరవకొండ కోర్టులో దావా వేసినారు. వాయిదా 10/11/2023 వ తేదిన ఉన్నది. కావున నీవు ఆ రోజు ఉదయం 10:30 గంటలకు కోర్టు వారి యెదుట హాజరై నీవాదన వినిపించుకోవలసినది. లేనిచో దావా నీ పరోక్షముగా తీర్మానించబడును.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
యం.రాజశేఖర ప్రసాద్, (బాబు) బియస్సి, బి.ఎల్, అడ్వకేట్, ఉరవకొండ.

అవినీతికి కేరాఫ్ 'అనంత' కార్పొరేషన్

టిడిపి మాజీ కార్పొరేటర్లు

అనంతపురం కలెక్టరేట్ : అవినీతి, అక్రమాలకు కేరాఫ్‌గా అనంతపురం కార్పొరేషన్ తయారైందని టిడిపి మాజీ కార్పొరేటర్‌లు సరిపూటి రమణ, రాజారావు, తలారి ఆదినారాయణ, రంగాచారి ఆరోపించారు. శనివారం టిడిపి అనంతపురం అర్బన్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అనంతపురం కార్పొరేషన్‌లో అవినీతి జరుగుతున్నప్పటికీ ఎమ్మెల్యే మౌనం వహిస్తున్నారంటూ ఎద్దేవా చేశారు. వైసిపి ప్రభుత్వ నాలుగున్నర ఏళ్లకాలంలో కార్పొరేషన్‌లో జరిగిన అభివద్ధి శూన్యమన్నారు. గత ప్రభుత్వంలో ప్రభాకర్‌చౌదరి చేసిన అభివృద్ధి మాత్రమే నగరంలో కనిపిస్తోందన్నారు. ఈ ప్రభుత్వంలో రెండు రోడ్లు వేసినంత మాత్రాన అభివద్ధి కాదన్నారు. కార్పొరేషన్‌లో అవినీతి జరిగిందని డిప్యూటీ మేయర్ కౌన్సిల్ సమావేశంలో మాట్లాడారని, కనీసం వీధిలైట్లు కూడా వేసుకో లేని దౌర్భాగ్య స్థితిలో ఉన్నామని, కార్పొరేటర్ల ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపా రు. కార్పొరేషన్‌లో సొమ్ము అంతా ఎక్కడికి వెళ్లిందో ఎమ్మెల్యే సమాధానం చెప్పా లన్నారు.

చంద్రబాబు ఆరోగ్యంపై నిర్లక్ష్యం తగదు

శింగనమల : టిడిపి అధినేత చంద్రబాబు ఆరోగ్యంపై ప్రభుత్వ నిర్లక్ష్యం తగదని టిడిపి అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి శనివారం ఒక ప్రకటనలో అన్నారు. చంద్రబాబును ఏదో ఒకవిధంగా ఇబ్బందులకు గురిచేస్తూనే ఉన్నారన్నారు. 40 రోజులుగా రాజమండ్రి కేంద్ర కారాగారంలో చంద్రబాబుకు సౌకర్యాలు కల్పించకపోవడం చూస్తుంటే వైసిపి కుట్ర చేస్తోందనే అనుమానం వ్యక్తం అవుతోందన్నారు. అక్రమ కేసులకు చంద్రబాబు బెదరకపోవడం, ప్రజలు సైతం నమ్మే పరిస్థితి లేకపోవడంతో ఆరోగ్యానికి ఇబ్బంది కలిగే విధంగా ఉద్దేశ పూర్వకంగానే కుట్రలు పన్నారని విమర్శించారు. ఇప్పటికే 5 కిలోలు తగ్గారని, ఇదే కొనసాగితే ఆయన కిడ్నీలకు ప్రమాదం వాటిల్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రికే పరిస్థితి ఇలా ఉంటే రాష్ట్రంలో సాధారణ ప్రజానీకం పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చని ఎద్దేవా చేశారు. ఇంటింటికీ డాక్టర్ అని ఊదరగొడుతున్న ప్రభుత్వం, మరి చంద్రబాబు వ్యక్తిగత వైద్యుడిని కూడా అనుమతించి ప్రత్యేక పరీక్షలు చేయించడంతో పాటు పూర్తి బాధ్యత వహించాలని సూచించారు.

దయ్యాలకుంటపల్లిలో అమృత్ కలశయాత్ర

అనంతపురం : ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ఆధ్వర్యంలో బుక్కరాయసముద్రం మండలం దయ్యాలకుంటపల్లిలో 'అమృత్ కలశ యాత్ర' కార్యక్రమం నిర్వహించారు. భారత ప్రభుత్వం, యువజన వ్యవహారాలు, క్రీడా శాఖల మంత్రిత్వ శాఖ ప్రతిష్టాత్మకంగా జాతీయస్థాయిలో నిర్వహిస్తున్న మేరీ మట్టి మేర దేశ్‌లో భాగంగా ఈనెల 1 నుంచి అమృత్ కలశ యాత్రను చేపట్టిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా అనంతపురంలోని ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-1ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నగరూరు రసూల్ ఆధ్వర్యంలో దత్తత గ్రామమైన దయ్యాలకుంటపలిలో ఇంటింటికీ వెళ్లి బియ్యం, మట్టిని సేకరించి అమృత కలశాలను అనంతపురంలోని జిల్లా నెహ్రూ యువ కేంద్ర జిల్లా ప్రోగ్రాం ఇన్‌ఛార్జి జి.శ్రీనివాసులు, ఐక్యరాజ్యసమితి అవార్డు గ్రహీత బిషత్ భరత్, రాష్ట్రపతి అవార్డు గ్రహీత బిసాటి జీవన్‌కుమార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అభి, నిఖిత, ముని, ప్రత్యూష, బాలు, సాంబశివ, అశోక్, నారాయణస్వామి, భావన, ప్రవీణ్, అఖిల, కార్తీక్, సుస్మిత, భవ్య, మైత్రి, నంద, భార్గవ, కార్తీక్ పాల్గొన్నారు.

ఫ్యాక్షన్ వద్దు.. అభివృద్ధి ముద్దు..: సిఐ

పెద్దవడుగూరు : గ్రామాల్లో ఫ్యాక్షన్ జోలికి వెళ్లకుండా ప్రశాంతం జీవనం సాగించాలని సిఐ శంకర్‌రెడ్డి, ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు శుక్రవారం రాత్రి మండల పరిధిలోని కిష్టిపాడులో పల్లెనిద్ర చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు ఫ్యాక్షన్ జోలికి వెళ్లకూడదన్నారు. ప్రశాంత జీవనం సాగిస్తూ పిల్లలను బాగా చదివించుకోవాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదన్నారు. అంతేగాకుండా గ్రామాభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. మహిళలకు ఎల్లవేళల్లా అండగా ఉంటామన్నారు. ప్రతి మహిళా తప్పనిసరిగా దిశా యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. పల్లె నిద్ర కార్యక్రమం ద్వారా ప్రజలకు పోలీసులు దగ్గర అయ్యే అవకాశం ఉందన్నారు. ఫలితంగా పలు సమస్యలు పోలీసుల దృష్టికి వచ్చే అవకాశం ఉందన్నారు. ఏవరైనా నాటుసారా, అక్రమంగా మద్యం, కర్ణాటక టెట్రా ప్యాకెట్ల రవాణాకు పాల్పడితే కేసులు నమోదు చేసి జైలుకి పంపిస్తామని హెచ్చరించారు. అసాంఘిక కార్యకాలాపాలకు పాల్పడితే ఎవరిని ఉపేక్షించేదిలేదన్నారు.

సైకిల్‌యాత్రకు పలువురి సంఘీభావం

ప్రజాశక్తి-నార్పల

చంద్రబాబు అక్రమకు నిరసనగా టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎంఎస్ రాజు చేపట్టిన ప్రజాస్వామ్య పరిరక్షణ సైకిల్ యాత్రకు శనివారం పలువురు సంఘీభావం తెలిపారు. రెండోరోజు నార్పల మండల కేంద్రం నుంచి యాత్ర ప్రారంభం కావడంతో టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు, జిల్లా నాయకులు ఆలం వెంకట నరసానాయుడు సంఘీభావం తెలిపి గూగూడు వరకూ సైకిల్ యాత్రలో వెళ్లారు. అనంతరం గూగూడులోని జంట ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ద్విసభ్య కమిటీ సభ్యులు మాట్లాడుతూ తమ అధినేత నేత చంద్రబాబుకు నిపుణులైన వైద్యులతో చికిత్స చేయించాలని కోరారు. ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చంద్రబాబును ప్రజాక్షేత్రంలోకి రాకుండా కుట్ర పన్నారని ఆరోపించారు. ఎన్ని కుట్రలు పన్నినా వచ్చే ఎన్నికల్లో టిడిపి జెండా ఎగురవేసి తమ సత్తా చాటుతామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిట్టు రంగారెడ్డి, ఎర్రినాగప్ప, రాఘవనాయుడు, చంద్రబాబు, జాఫర్, రాజన్న, నారాయణస్వామి, పిఎల్ లక్ష్మీనారాయణ, తలారి కుళ్లాయప్ప, నాగార్జున, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సైకిల్ యాత్రలో పాల్గొన్న టిడిపి నాయకులు

నేరాలు ఘోరాలు

ఉరవకొండలో భారీ చోరీ

రూ.10 లక్షల నగదు ఎత్తుకెళ్లిన దుండగులు

ప్రజాశక్తి-ఉరవకొండ

ఉరవకొండలో దొంగలు రెచ్చిపోయారు. కుటుంబ సభ్యులు ఇంట్లోనే ఓ గదిలో నిద్రిస్తుండగానే మరో గదిలో బీరువా తాళం బద్దలు కొట్టి రూ.10లక్షలు దోపిడీ చేయడం తీవ్ర సంచలనం కలిగిస్తోంది. వివరాల్లోకి వెళ్తే... పట్టణంలోని ప్రముఖ శనగల వ్యాపారి గోపాల్‌రెడ్డి అర్ధరాత్రి సెనగల లారీ లోడు రావడంతో భార్య ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో ఇంటికి బయట తాళం వేసి సరుకు అన్‌లోడ్ చేయించడానికి వెళ్లాడు. ఇదే అదునుగా భావించిన దొంగలు అతను బయటికి వెళ్లగానే ఇంటి తాళం పగలగొట్టి లోపలికి ప్రవేశించి అతడి భార్య మరో గదిలో నిద్రిస్తున్న సమయంలోనే ఇంకో గదిలో ఉన్న బీరువాలోని రూ.10లక్షల నగదును ఎత్తుకెళ్లారు. తర్వాత ఇంటికి వచ్చిన గోపాల్‌రెడ్డి గమణించి వెంటనే పోలీసులను ఆశ్రయించాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు వెంటనే ఇంటి వద్దకు చేరుకున్న పోలీసులు దొంగతనం జరిగిన తీరును పరిశీలించి విచారణ చేపట్టారు. క్లూస్ టీం ద్వారా వివరాలు సేకరిస్తున్నారు.

బీరువాలోని దుస్తులను చెల్లాచెదురుగా వేసిన దృశ్యం

మట్కా నిర్వాహకుల అరెస్టు

రాయదుర్గం : రాయదుర్గం రూరల్ పోలీస్ సర్కిల్ పరిధిలో 10మంది మట్కా నిర్వాహకులను అరెస్టు చేసి రూ.4 లక్షల నగదు, 11 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ సర్కిల్ సిఐ వి.యుగంధర్ తెలిపారు. శనివారం సాయంత్రం స్థానిక సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. కణేకల్, బొమ్మనహాల్, డి.హీరేహాల్ పరిధిలో కొందరు సెల్‌ఫోన్ ద్వారా ఆన్‌లైన్‌లో గుట్టు చప్పుడు కాకుండా మట్కా నిర్వహిస్తూ వసూలు చేసిన సొమ్మును కర్ణాటక రాష్ట్రంలోని బళ్లారికి పంపుతున్నట్లు సమాచారం వచ్చిందన్నారు. దీంతో ఎస్ఐ రంగడు, శివ, దుగ్గిరెడ్డి, సిబ్బంది మట్కా నిర్వాహకులపై నిఘా ఉంచి శనివారం ఆయా మండలాల పోలీస్‌స్టేషన్లో పరిధిలో మట్కా నిర్వాహకుల వద్ద నుంచి నగదు, సెల్‌ఫోన్లు, మట్కా జూదానికి ఉపయోగించే సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులను మెజిస్ట్రేట్ వద్ద హాజరు పరిచగా రిమాండ్‌కు ఆదేశించినట్లు తెలిపారు.

సెబ్ పోలీసుల దాడులు

అనంతపురం క్రైం : ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు సెబ్ పోలీసులు శనివారం జిల్లావ్యాప్తంగా దాడులు నిర్వహించారు. ఇందులో భాగంగా ఐదు కేసులు నమోదు చేసి ఐదుగురిని అరెస్టు చేయడంతోపాటు 1368 టెట్రా పాకెట్లు, ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నారు. తాడిపత్రి, కణేకల్ సెబ్ స్టేషన్ల పరిధిలో ఆయా సిబ్బంది సంయుక్తంగా దాడులు నిర్వహించి రెండు కేసులు నమోదు చేసి ఇద్దరిని అరెస్టు చేశారు. 37 టెట్రా పాకెట్లు, రెండు మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. గుత్తి సెబ్ స్టేషన్ పరిధిలో ఒక నాటుసారా కేసు నమోదు చేసి ఒకరిని అరెస్టు చేశారు. 60 లీటర్ల నాటుసారా, ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నారు. ఉరవకొండ సెబ్ స్టేషన్ పరిధిలో డోనేకల్ చెక్‌పోస్ట్ సిబ్బంది సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఒక కేసు నమోదు చేసి ఒకరిని అరెస్టు చేశారు. 22 టెట్రా పాకెట్లు, రెండు మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు.

శ్మశానవాటికలకు ఎంపీ నిధులు మంజూరు

బొమ్మనహాల్ : మండలంలోని శ్రీధరగట్ట గ్రామంలో ఉన్న ముస్లిం మైనార్టీ కభరస్థాన్ కాంపౌండ్ వాల్ నిర్మాణం చేయడానికి ఎంపీ నిధులు రూ.10 లక్షలు మంజూరు చేసినట్లు సర్పంచి యోగేశ్వర్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే గోవిందవాడ గ్రామంలో హిందూ శ్మశాన వాటికకు కూడా రూ.10లక్షలు మంజూరు చేసినట్లు వైసిపి నాయకుడు లోకేష్ తెలిపారు. ఆయా గ్రామాల ప్రజలు శ్మశాన వాటికలకు నిధులు మంజూరు చేయానలి ఎంపీ తలారి రంగయ్యను కలిసి విన్నవించగా మంజూరు చేసినట్లు తెలిపారు.

వైద్య ఖర్చులకు ఆర్థికసాయం

గుత్తి : ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ ఓ ఆటో డ్రైవర్‌కు తోటి ఆటో డ్రైవర్లు ఆర్థికసాయం చేశారు. ఇటీవల గుత్తి ఆర్ ఎస్ కు చెందిన ఆటో డ్రైవర్ రఫీక్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. అతడు కర్నూలు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. దీంతో అతని వైద్య ఖర్చులకు గాను ఏఐటియుసి, ఆర్ఎస్ ఆటోడ్రైవర్లు రూ.15 వేలు ఆటో డ్రైవర్ కుమారునికి అందజేసి దాతృత్వాన్ని చాటుకున్నారు.

సచివాలయానికి మట్టిరోడ్డు ఏర్పాటు

అనంతపురం : అనంత రూరల్ మండలం రుద్రంపేట గ్రామ పంచాయతీ విశ్వశాంతినగర్ నుంచి సచివాలయం-4కు వెళ్లేందుకు తాత్కాలిక మట్టి రోడ్డు వేశారు. సచివాలయానికి వెళ్తే రహదారి గుంతలుగా ఉండటంతో వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడేవారు. వారి ఇబ్బందులను ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో మట్టి తోలేందుకు నిధులు మంజూరు చేసినట్లు సర్పంచి సుగాలి పద్మావతి ఆదినారాయణనాయక్ తెలిపారు. దీంతో వాహనదారులు, ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

బార్ అండ్ రెస్టారెంట్ తొలగించాలని వినతి

ఉరవకొండ : పట్టణంలోని గుంతకల్లు మెయిన్ రోడ్డు సమీపంలో ఉన్న బార్ అండ్ రెస్టారెంట్‌ను తొలగించాలని మానవ హక్కుల పరిరక్షణ సమితి డిప్యూటీ ఛైర్మన్ ఎం.నారాయణస్వామి, కె.శేఖర్, బ్యాళ్ల ప్రసాద్‌తో కలిసి జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ మధుసూదన్‌కు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జననివాసాల మధ్య బార్ అండ్ రెస్టారెంట్ ఏర్పాటు చేయడంతో చుట్టుపక్కల మహిళలు, విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. బార్ అండ్ రెస్టారెంట్‌ను తొలగించాలని ఇప్పటికే స్థానిక గ్రామపంచాయతీ, పోలీస్‌స్టేషన్లలో ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి బార్ అండ్ రెస్టారెంట్‌ను నివాస ప్రాంతాలకు దూరంగా తరలించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

ఆలిండియా వీవర్స్ ఫెడరేషన్ జిల్లా ఇన్‌ఛార్జిగా మహేష్

ఉరవకొండ : అల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ జిల్లా ఇన్‌ఛార్జిగా ఉరవకొండకు చెందిన చెంగల మహేష్‌ను నియమించారు. అలాగే ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు పనిచేస్తున్న ఉరవకొండకి చెందిన చందా రాముకు అదనంగా సత్యసాయి జిల్లా అల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ పరిశీలకులుగా నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ మీద నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ఆలిండియా వీవర్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు బండారు ఆనంద్‌ప్రసాద్, రాష్ట్ర అధ్యక్షులు ప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

నేడు వైసిపి విస్తృత స్థాయి సమావేశం

ప్రజాశక్తి-ఉరవకొండ

వజ్రకరూరు మండల కేంద్రంలోని వెంకటేశ్వర స్వామి మినీ కల్యాణ మండపంలో ఆదివారం విస్తృతస్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల కన్వీనర్ సోమశేఖర్‌రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ ఉస్మాన్, ఎస్సీ, ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు కృష్ణయ్య, చంద్రానాయక్ తెలిపారు. శనివారం వజ్రకరూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ సమావేశానికి నియోజకవర్గ పరిశీలకులు, చిత్తూరు జెడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులు, ఎంపీ తలారి రంగయ్య, యువజన విభాగం జోనల్ ఛైర్మన్ వై.ప్రణయ్‌రెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో వైసిపి 175 నియోజకవర్గాల్లో గెలవడానికి చేయాల్సిన భవిష్యత్తు కార్యాచరణ, విధివిధానాలపై గ్రామస్థాయి నుంచి బలోపేతం చేసేలా సమీక్ష ఉంటుందన్నారు. ప్రధానంగా రాష్ట్రానికి జగనే మరోసారి సీఎంగా ఎందుకు కావాలి (వై ఏపీ నీడ్స్ సీఎం జగన్) అనే అంశంపై పార్టీ నేతలు, కార్యకర్తలను సమాయత్తం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్, భీమా, రాకెట్ల బాబు, కిష్టప్ప, తదితరులు పాల్గొన్నారు.